## ప్రశ్న:

## "నేను ఎందుకు క్రొత్త నిబంధన సంఘములో సభ్యుడనైయుండాలి?"

## జవాబు:

నీవు క్రొత్త నిబంధన సంఘంలో సభ్యుడవై యుండవలసివస్తే దానికి బలవత్తరమైన కారణం ఉండి తీరాలి. పైగా, క్రొత్త నిబంధన క్రైస్తవుడుగా మారడానికి నీవు తలంచుతున్న కొన్ని కారణాలు చట్ట సమ్మతంగా చెల్లేవి కాకుండపోవచ్చు.

### చాలని కారణాలు

సంఘ సభ్యుడుగా ఉండడానికి యిచ్చే కారణాలు కొన్ని సార్లు చాలనివైయుండవచ్చు. సమాజంలో ఒక వేళ ప్రభువు సంఘం అందరి అభిమానం పొందేదైయున్నందున నీవు అందులో సభ్యుడవై ఉన్నట్టయితే, నీవు నిజంగా క్రీస్తును అనుసరించేవాడవు కావు. కొన్ని సార్లు ప్రభువు సంఘం, "ప్రజలందరివలన దయపొందే అవకాశముంటుంది" (అపో. 2:47); అయితే ఎక్కువ సార్లు, చెడుగే ప్రజాదరణ పొందుతూ ఉండి, సంఘం మీద జనులు విరుచుకుపడుతూ ఉంటారు. "లోకమంతయు దుష్టునియందున్నదని ఎరుగుదుము" (1 యోహాను 5:19). గనుక, ప్రభువు సంఘం తాత్కాలిక జనాదరణ పొందినందున అందులో నీవు సభ్యుడవైయుండగోరితే, నీవు బహు తప్పుగా సమాచారమందించబడ్డావు.

నీ వ్యాపారంలోగాని, నీ ఆర్థిక పరిస్థితికిగాని సహాయపడుతుందనే విశ్వాసంతో నీవు క్రైస్తవుడవైయ్యేలా శోధింపబడియున్నట్టయితే, నీవు తప్పు మార్గంలో ఆలోచిస్తున్నావు. అలాటి ప్రయత్నం చేసే వాడెవడూ క్రైస్తవుడు కాలేడు; వాడు కేవలం విధేయత అనే ఒక రూపం గుండా మాత్రమే వెళ్లగలడు. అతని క్రియలు యితరులను మోసం చేసినా, తన హృదయపు స్థితిని దేవుడు ఎరుగును. అలాటివాని పేరు సంఘపు హాజరు పట్టీలో చేర్చబడవచ్చునేమోకాని, జీవగ్రంథంలో మాత్రం అది చేర్చబడదు.

నీ బంధుజనం అందులో సభ్యులైయున్నందున, సెంటిమెంటల్‌గా నీవు ప్రభువు సంఘంలో సభ్యుడుగా ఉండగోరడం మరొక చాలని కారణమైయుంటుంది. నీవు నీ తల్లిని ప్రేమించనట్లయితే, నీవు ఏమైయుండాలో అలా నీవు ఉండడం లేదన్న మాట. అయినా, నీ మత సంబంధమైన నిర్ణయాన్ని ఆమె చేసేలా నీవు ఒప్పుకొన్నట్టయితే, "మాతావిగ్రహారాధన" అనే మానవ విగ్రహారాధన చేసిన వాడవైయుంటావు. ప్రభువైన

యేసు పలికిన మాటలను ఆలోచించు:

> నేను భూమిమీదికి సమాధానమును పంపవచ్చితినని తలంచకుడి; ఖడ్గమునే గాని సమాధానమును పంపుటకు నేను రాలేదు. ఒక మనుష్యునికిని వాని తండ్రికిని, కుమార్తెకును ఆమె తల్లికిని, కోడలికిని ఆమె అత్తకును విరోధము పెట్టవచ్చితిని. ఒక మనుష్యుని యింటివారే అతనికి శత్రువులగుదురు. తండ్రినైనను తల్లినైనను నాకంటె ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు; కుమారునినైనను కుమార్తెనైనను నాకంటె ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు (మత్తయి 10:34-37).

"సంఘం నీకు అవసరం, నీవు సంఘానికి అవసరం" అని ఒక స్నేహితుడుగాని, ప్రియుడుగాని నీకు చెప్పియున్నట్టయితే, ఆ వ్యక్తి సగం మాత్రమే రైటు. నీకు సంఘం అవసరమే, అవును; అయితే దేవుని సంఘానికి ఏ వ్యక్తీ అవసరంలేదు. నీవు అందులో సభ్యుడవైయున్నందున, నీ పట్టణంలో ఉన్న సంఘానికి నీవే మేలు చేస్తున్నావని అనుకుంటే, క్రైస్తవుడయ్యే దానికి నీవు యింకా సిద్ధపడలేదు. దేవుని రాజ్యంలో ఉండవలసిన వినయము అనే స్వభావ లక్షణానికి అలాటి ఆలోచన బహు దూరంగా ఉంది. నీవు పుట్టక ముందు ప్రభువు సంఘము రమారమి రెండువేల సంవత్సరాలుగా ఉంది, నీవు దానిలో ఎన్నడూ సభ్యుడవు కాకపోయినా, అది కొనసాగుతునే ఉంటుంది (దాని విషయమై నీకు ఎలాటి చింత అవసరం లేదు సుమీ).

## కావలసినంత కారణాలు

తూర్పునకు పడమరకు ఎంత యెడమో క్రైస్తవునికిని, క్రైస్తవుడుకాని వానికిని అంతే వ్యత్యాసం. ఆ వ్యత్యాసాన్ని కొంతవరకు నీవు గుర్తించగలిగినా, నీవు ప్రభువునకు లోబడి ఆయన సంఘంలో సభ్యుడవైయుండడానికి నీవు ఒక గంటసేపు కూడా తడవు చేయవు.

ఈ క్రింది తారతమ్యాలను ఆలోచించు:

| **క్రైస్తవులు** | **క్రైస్తవేతరులు** |
|---|---|
| సహ పౌరులు | దూరస్థులు |
| దేవుని స్నేహితులు | దేవునికి శత్రువులు |
| పరిశుద్ధులు | పాపులు |
| క్రీస్తునందు సజీవులు | పాపంవలన మృతులు |
| ఆశ్చర్యకరమైన ఆయన వెలుగులో ఉన్నవారు | అంధకార సంబంధమైన అధికారంలో ఉన్నవారు |
| దేవుని కాపుదలలో | సాతాను అధికారంలో |

పాపంలో మృతులైయుండడం ఎంత భయంకరత్వం! క్రీస్తు లేకుండ, దేవుడు లేకుండ, నిరీక్షణ లేకుండడం ఎంతటి ఘోరం! "యెహోవా, నా అంతము ఎట్లుండునది నా దినముల ప్రమాణము ఎంతైనది నాకు తెలుపుము. నా ఆయువు ఎంత అల్పమైనదో నేను తెలిసికొన గోరుచున్నాను" (కీర్తన. 39:4). చీకటి శక్తిలో నీవు బంధింపబడి యుండడమనే తలంపు

అపవాది శక్తి క్రింద మగ్గిపోవడమనే భావన ఎంత విషాదకరమైనది! సర్వశక్తుడగు తండ్రి యొక్క కాపుదల క్రింద ఉన్నానని ఎరుగుటలో కలిగే బలమెంతో ఊహించు. నీవు క్రైస్తవుడవైనట్లయితే, క్రీస్తునందు దేవుని యొద్ద దాచబడియున్నావు; నీవు అక్కడ నిలిచి యుండగోరితే ఆయన చేతిలోనుండి నిన్నెవడూ అపహరింప లేడు.

ఈ తారతమ్యాలు దేవునికి విధేయుడవయ్యేలా కోరునట్టు నిన్ను చేయకపోయి నట్లయితే, త్రోసిపుచ్చడానికి కష్టంగా ఉండే యితర కారణాలు యింకా ఉన్నాయి.

**కృతజ్ఞతను బట్టి**

మరి యింకా ఏ కారణం బట్టి కాకపోయినా, ఆయన సృష్టికర్త గనుక కృతజ్ఞతతో ఆయనను సేవించవలసియుంటుంది. కనికరముగల తండ్రి నీకు జన్మనిచ్చాడు – దానితో నీవు ఏమి చేయాలి? రమ్యమైన గొప్ప ప్రపంచంలో కరుణతో నిండినవాడు దయతో నిన్ను నిలిపాడు – దానితో నీవు ఏమి చేయాలి? ఏ చంచలత్వమైనా, గమనాగమనముల ఏ ఛాయయైన లేని జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి నీ సంతోషమంతా వస్తుంది (యాకోబు 1:17). ఆయన గాలి పీల్చుకొంటూ, ఆయన ఆహారము భుజించుతూ, ఆయన మీదనే తిరుగుబాటు చేయదగునా? సూర్యోదయమందు ఆయన పెయింటింగ్‌ను చూస్తు, లేక దేవుడు డైరెక్ట్ చేసిన సింఫోనీని అడవిలో వింటూ, దేవుడు ఏమి చేయవలెనని నిన్ను అడుగుతున్నాడో దానిని యింకా చేయక ఉందువా? దేవుని దీవెనలను పొందుతూ, క్రైస్తవుడుగా మారడం ద్వారా ఆయనకు విధేయత కనుపరచ నిరాకరించడం కృతజ్ఞత లేకుండడం కంటే యింకేదైనా అయ్యుండవచ్చా? ఆ చిన్న విషయంలో ఆయనకు విధేయత చూపడం "Thank You" అన్నట్టౌతుంది. అయినప్పటికిని, మనమింకను నిష్ప్రయోజకులమైన దాసులమే.

తాత్కాలికమైన దీవెనల విషయంలో కృతజ్ఞత లేనివాడవై ఆయనను నిరాకరించి నట్లయితే, మెస్సీయా యొక్క చీల్చబడిన దేహాన్ని నీవు వీక్షించినప్పుడు, ఆయనను నీవు యికమీదట నిరాకరించలేవు. ఆయన ముఖం సురూపం లేకుండా ఎందుకు పోయింది, ఆయన రక్తమాంసం ఎందుకు విహీనతనొందినది? ఆయన చేసిన తప్పేమి? "నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములను వహించెను" (యెషయా 53:4a). క్రీస్తు ప్రేమ తప్పక నిన్ను బలవంతము చేయాలి: "క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది; ఏలాగనగా అందరికొరకు ఒకడు మృతిపొందెను గనుక అందరును మృతి పొందిరనియు, నిశ్చయించు కొనుచున్నాము" (2 కొరింథీ. 5:14). ఇకమీదట నీవు నీ కొరకు బ్రతుకకూడదు, నీ కొరకు మృతి పొంది తిరిగిలేచిన వానికొరకే జీవించాలి.

కృతజ్ఞత కలిగిన హృదయం క్రీస్తుకు లోబడేలా నిన్ను నడిపించక పోయినట్టయితే, క్రైస్తవులకు, కేవలం క్రైస్తవులకు మాత్రమే చూపబడిన గొప్ప దీవెనలను చూడు. భక్తిగల పరిశుద్ధులవలె, పాపులు కూడా భౌతికమైన దీవెనలు పొందుతారు, కాని ఆత్మసంబంధమైన దీవెనలైతే, "పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారికే" (1 కొరింథీ. 1:2; KJV), అంటే, ఆయన సంఘ సభ్యులకు మాత్రమే లభిస్తాయి. దేవుని కుమారునికి బహిరంగంగా తిరుగుబాటు చేసే నీ తోటమీద కూడా ఆయన వర్షం కురుస్తోంది, కాని నీవు క్రైస్తవుడవయ్యే వరకు పరిశుభ్రపరచబడి తెలుపు చేయబడిన ఆత్మను నీవు ఎన్నడూ అనుభవించలేవు:

"మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడును యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" (అపొ. 2:38a). నీ దినములన్నిటను నీవు దేవునికి శత్రువుగా ఉన్నా, ఆయన సూర్యకాంతి నిన్ను ఉల్లసింపజేసి నీ జీవితాన్ని శక్తివంతంగా చేయవచ్చుగాని, క్రీస్తు యొక్క సువార్తకు నీవు లోబడువరకు "పరిశుద్ధాత్మ అను వరమును" నీవు పొందలేవు, అనుభవించలేవు, అది నీకు ఎన్నడును లభించదు. చక్కని యిల్లు కట్టుకొని దానిలో విహరించుతూ నీవు ఎల్లవేళలా దుష్టుడుగానే ఉండగలవేమో కాని, పరలోక సాధకములు దేవుని పిల్లలకు మాత్రమే భద్రం చేయబడియున్నాయి. శాశ్వతంగా ఉండేవి క్రైస్తవులకు మాత్రమే చెందుతాయి. తోటలు తినివేయబడతాయి, సూర్యకాంతి తరిగిపోతుంది, యిండ్లు పాతబడిపోతాయి; పాపక్షమాపణ, పరిశుద్ధాత్మ అను వరము, అమర్త్యమైన మహిమను గూర్చిన నిరీక్షణ – అనేవి నిలిచియుంటాయి, వాడబారక ఉంటాయి, తాజాగా ఉంటాయి. లోకమంతటిలో పట్టింపుగలవి అవే, క్రైస్తవులు తప్ప మరెవ్వరూ వాటిని పొందనేరరు, గాఢాంధకారపు లోయ దేవుని బిడ్డను భయపెట్టలేదు. క్రైస్తవుడు సమాధుల దొడ్డిలోనికి వెళ్లి మరణాన్ని చూచి నవ్వగలడు, పరిహసింపగలడు కూడా: "ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ?" (1 కొరింథీ. 15:55). ప్రభువైన యేసు క్రీస్తుద్వారా – క్రైస్తవులమైన మనకు – అత్యధికమైన విజయము నొసంగు దేవునికి స్తుతి కలుగును గాక (1 కొరింథీ. 15:57).

### అది లేఖనానుసారమయ్యింది గనుక

ప్రభువైన యేసు క్రీస్తు సంఘ సభ్యుడుగా ఉండడానికి నేనెరిగిన అతి శ్రేష్ఠమైన కారణాలలో ఒకటి ఏమంటే, దానిని గూర్చి నేను బైబిలులో చదువగలను. నాకు అది ప్రాముఖ్యంగా కన్పిస్తుంది. తన పరిశుద్ధ గ్రంథంలో దేవుడు ఒక్కసారి కూడా సూచించని సంఘంలో సభ్యుడనైయుంటే, నేను దానికి ఆందోళనపడాలి. నీవు సభ్యుడవుగా ఉన్న సంఘాన్ని గూర్చి నిన్నెవడైనా అడిగితే, "నేను సభ్యుడనైన సంఘాన్ని గూర్చి ప్రభువు ఈ లేఖన భాగంలో సూచించారని" నీవు చెప్పగలవా? ప్రభువైన యేసుకు చెందిన సంఘంలో సభ్యుడవై యుంటే, నీవు ఆ పని చేయగలవు మత్తయి 16:18లో యేసు, "నా సంఘము" అని చెప్పుకొన్నారు. ఆయన "నా సంఘాలు" అని చెప్పలేదు గాని, "నా సంఘం" అని మాత్రమే చెప్పారు. లేఖనాల్లో బయలుపరచబడిన ఒకే ఒక సంస్థ ఉంది. నేను బైబిలులో ఉన్న సంస్థలో ఉండగోరతాను. అది "దేవుని సంఘము" అని పిలువబడుతోంది (అపొ. 20:28; 1 కొరింథీ. 1:2). స్థానికంగా ఉన్న క్రైస్తవుల గుంపులను "క్రీసు సంఘములు" అని పిలువబడ్డాయి (రోమా 16:16). బైబిల్లో ప్రత్యేకించి ప్రస్తావించిన సంఘంలో నీవు సభ్యుడవైయుండకోరవా?[1] "బైబిల్లో ప్రస్తావింపబడని సంఘంలో భూమిమీద నా జీవిత కాలమంతయు గడిపివేశాను" అని తీర్పులో దేవుని సముఖమందు చెప్పడానికి నేను భయపడతాను.

ప్రభువైన యేసు నిర్మించే సంఘం సార్వత్రికమైనది, అంటే – దాని పని లోక వ్యాప్తమైనదని దాని భావం. ప్రభువు సంఘము "బాప్తిస్మమిచ్చే" సంఘం – ఎందుకంటే, అది పాపులకు బాప్తిస్మమిస్తుంది. బైబిల్లో నీవు చదివే సంఘం "క్రమబద్ధంగా" సంగతులను

జరిగిస్తుంది. క్రీస్తు ప్రభువు సంఘానికి “ప్రెస్బిటర్స్” (పెద్దలయొక్క) నాయకత్వం ఉంది. దేవుని సంఘం “స్థానిక సంఘాలతో కూడింది,” ఎందుకంటే, ప్రతి స్థానిక సంఘము స్వతంత్రమైనదై తన సొంత పనులను తానే జరిగించుకొంటుంది. రక్తంతో కొనబడిన క్రొత్త నిబంధన సంఘం “ఎపిస్కపేలియన్” అనేది ఎందుకంటే, దానికి బిషప్స్ (అధ్యక్షులు Gk.: *episcopoi*) ప్రతి స్థానిక సంఘంలో ఉండాలి. ప్రభువు సంఘము “ఎడ్వెంటిస్ట్” సంఘం ఎందుకంటే, అది ఆయన రాకకై ఎల్లవేళలా కనిపెట్టుకొని యుంటుంది. యేసు సంఘం సహోదరుల యొక్క సంఘం. అది సహోదరుల ఐక్యతతో కూడియుంటుంది. అది “ఇవాంజెలికల్,” ఎందుకంటే, అది మిషినెరీ పనియందు నమ్మికయుంచుతోంది. అది స్నేహితుల యొక్క సొసైటీ. అది “పరిశుద్ధుల” సంఘం. అది క్రైస్తవులతో కూడింది. అయినా, క్రొత్త నిబంధన సంఘం ఈ పేర్లతో ఎన్నడూ పిలువబడలేదు. గనుక 1600లు ఆ తరువాత బయలుదేరిన ఈ మత శాఖల పేర్లతో అది ఒకటైయున్నట్టు భావించకూడదు.

పురుషులు, మరియు స్త్రీలు కల్పించి క్రీస్తుకు చెందినట్టు చెప్పుకొనే మత శాఖలున్నాయి. నేను వాటి ఏ ఒక్కటిలోను సభ్యుడను కాదు సరిగదా, అలా ఉండకోరను. వాటి పుట్టుక భూసంబంధమైనది, వాటి వర్ణన బైబిల్లో లేదు, మన ప్రభువు రక్తము వాటిని కొనలేదు. ప్రభువైన యేసు రక్తంచేత కొనబడిన మత శాఖలతో సంబంధం లేని సంఘం కొరకు (అపొ. 20:28), ప్రభువు ఏ ఒక్కదాని కొరకు తిగిరి వస్తారని బైబిలు భాష సూచించిందో దాని కొరకు నేను విన్నవించుకొంటున్నాను (ఎఫెసీ. 5:23).

### అది పరలోకంచేత నడిపింపబడుతోంది గనుక

ప్రభువు సంఘములో సభ్యుడనై యుండడానికి మరొక మంచి కారణం – దానికి భూసంబంధమైన ప్రధాన కార్యాలయం లేదు గనుక “మన పౌరస్థితి పరలోకమందున్న” దని పౌలు అన్నాడు (ఫిలిప్పీ. 3:20). గనుక, నేను క్రీస్తు సంఘ సభ్యుడనైయుంటే, సాల్ట్ లేక్ సిటీ, యూటా, బోస్టన్, మస్కట్స్, లేక ఇటలీలోని రోమువైపు ఉపదేశమునకై చూడనవసర ముండదు. తన సంఘానికి క్రీస్తు ఒక్కడే శిరస్సైయున్నాడు, ప్రతి సభ్యుడును “ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధి పొందుచున్నది. ఆయనలో మీరు కూడ ఆత్మమూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడు చున్నారు” (ఎఫెసీ. 2:21, 22).

ప్రభువైన యేసుకు సొంతమయిన తన సంఘంలో నేను సభ్యుడను, ఎందుకంటే ఆయన సంఘానికి ఉండే క్రీడ్ బుక్కునుబట్టి, అది ఆయన సంఘం. ఆయన దానికి శిరస్సై యున్నాడు (కొలస్సీ. 1:18). ఆయన చట్టమే దాన్ని పాలిస్తుంది. తన ఆత్మచేత ప్రేరేపింపబడిన పరిశుద్ధులైన మనుష్యులే క్రొత్త నిబంధనను దాఖలు చేయడానికి వినియోగింపబడ్డారు. తన సంఘంకొరకు ప్రభువు అనుగ్రహించిన ఒకే క్రీడ్ క్రొత్త నిబంధన. నీవు సభ్యుడవుగా ఉన్న సంఘానికి మానవ క్రమశిక్షణ లేక విశ్వాసపు ఒప్పుకోలు ఉన్నట్టయితే, ఆ సంఘం ప్రభువు సంఘం కాదనేది విదితమే.

### అది నిత్య గమ్యంగలది గనుక

యేసు సంఘంలో నేను సభ్యుడనై యుండడానికి మరొక కారణం–అది ఎన్నటికిని లయము కాదు గనుక. మానవ సంస్థలన్నీ “పెల్లగింపబడతాయి” (మత్తయి 15:13), కడకు పాతాళ లోక ద్వారములు సహితం దాని యెదుట నిలువనేరవు (మత్తయి 16:18). యేసు సంఘములో దేవుడు తరతరములు, సదాకాలము మహిమ పరచబడతాడు (ఎఫెసీ. 3:21).

### దానికి క్రీస్తు రక్షకుడై యున్నాడు గనుక

ప్రభువైన యేసు క్రీస్తు యొక్క సంఘంలో సభ్యుడైయుండడానికి యింతకంటే గొప్ప కారణం ఏదీ ఉండదు. దానికి వెలుపల రక్షణ లేదు. మత శాఖలకు వెలుపల నీవు రక్షింపబడవచ్చు, కాని బైబిల్లో నీవు చదివే సంఘానికి వెలుపల నీవు రక్షింపబడలేవు. ఇంతకు క్రీస్తు రక్తము లేకుండ నీవు రక్షింపబడలేవనుకో (మత్తయి 26:26). ప్రభువైన యేసు రక్తం యొక్క ప్రతి బిందువు ఆయన సంఘంలోనికి వెళ్లింది (అపొ. 20:28). ఏదో ఒక రోజు ప్రభువు రాబోతున్నారు, అయితే ఆయన సంఘానికి వెలుపట ఉన్నవారిపట్ల ఉగ్రతతోను, పగతీర్చుకొనడానికి ఆయన వస్తారు. ఆయన సంఘంలో సహా నమ్మకస్థులు కానివారు ఉన్నది నిజమే. ఆయన వారిని బయటపెట్టి, ముండ్ల తుప్పలును గచ్చుతీగెలవలె వారిని తీసి పారవేస్తారు (హెబ్రీ. 6:8), వారు కాల్చివేయ బడతారు; అయితే సంఘమునకు వెలుపట ఉన్న ఎవరికీ రక్షణ లేదు. ఆ దినమున తన ఆభరణములను చేయవచ్చినప్పుడు (మలాకీ 3:17), తన రక్తముతో నింపబడిన ఊట వద్ద అవి శుద్ధీకరించబడతాయి. వారిలో ప్రతి ఒక్కరిని తన వారని ఆయన చెప్తుతారు. ప్రభువైన యేసు “తన శరీరమునకు రక్షకుడైయున్నాడు” (ఎఫెసీ. 5:23), “సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము” (ఎఫెసీ. 1:22, 23).

## ముగింపు

క్రొత్త నిబంధన సంఘంలో సభ్యులైయుండడానికి లెక్కలేనన్ని మంచి కారణాలున్నాయి. అందులో క్రైస్తవులకు ప్రసాదింపబడిన దీవెనలు కొలతలేనివై యున్నాయి. ఇంతకుమునుపే దేవుడు నీకు దయచేసిన దీవెనలకు కృతజ్ఞత కలిగియున్నావా? ఆయన స్థాపించిన సంఘాన్ని గూర్చి లేఖనాలలో నీవు చదివావా? నీవు క్రీస్తును, రక్షకుని, నిత్యగమ్యాన్ని నీకు కావాలని కోరుకున్నట్లయితే, క్రీస్తు శరీరములో అవయవములై యుండడానికి యిదే మంచి సమయం.

రక్షకుడగు యేసు క్రీస్తును దేవుని కుమారుడని నీవు నమ్మియున్నట్లయితే, పేతురువలె ఆయనను ఒప్పుకొనడానికి యిదే మంచి తరుణం (మత్తయి 16:16; రోమా 10:10). నీవు క్రీస్తు కొరకు జీవింప గోరినట్లయితే, నీ పాపముల విషయమై మారుమనస్సు పొందడానికి యిదే తరుణం (అపొ. 2:38). మరియు వాటిని బాప్తిస్మమందు కడిగివేసికొనవచ్చు (అపొ. 22:16). క్రొత్త నిబంధన సంఘ సభ్యునిగా ఉండడానికి నీకు చాలినంత కారణముందా?

## విశ్వాసమనగానేమి?

"విశ్వాసము" (Gk.: *pistis*) "దృఢనమ్మకము," "ధైర్యము." దేవుని సంబంధంగా, "ఆయన ఉన్నాడనియు, తన్ను వెదకు వారికి ఫలము దయచేయు వాడనియు" నమ్మడం (హెబ్రీ. 11:6). క్రీస్తు ప్రభువుకు సంబంధించి, "విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడని" ఆయనను ఆశ్రయించడం (హెబ్రీ. 12:2). మరియు "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు" అని యోహాను 14:6లోని ఆయన ప్రతిపాదనను అంగీకరించడం.

వ్యక్తిగతమైన నీతి, నీతిమంతునిగా తీర్చబడడం, లేక రక్షణ అనేవి ఒక పాపి విశ్వాసంద్వారా పొందేవి (హబక్కూకు 2:4; రోమా 1:17; గలతీ. 3:11; హెబ్రీ. 10:38). అయినా, రక్షణ కేవలం విశ్వాసంవలన రాదు: "దేవుడొక్కడే అని నీవు నమ్ముచున్నావు. ఆలాగు నమ్ముట మంచిదే; దయ్యములును నమ్మి వణకుచున్నవి" (యాకోబు 2:19). సమాజ మందిరములో అనేకమంది అధికారులు యేసునందు విశ్వాసముంచుతారు, అయితే వారు ఆయనను ఒప్పుకొనలేదు, ఎందుకంటే, వారు దేవునివలన కలుగు మెప్పుకంటె మనుష్యుల మెప్పును ఎక్కువగా కోరారు (యోహాను 12:42, 43).

"ప్రధాన" పాపి (తన్ను గూర్చి పౌలు తాను చెప్పుకున్న సంగతి; 1 తిమోతి 1:15), ఆకాశమునందు ప్రభువును కనుగొని, మూడు దినాలు విశ్వాసము కలిగియే ఉన్నాడుగాని, బాప్తిస్మమందు తన పాపాలు కడిగి వేసికొనేవరకు అతడు తన పాపంలోనే ఉన్నాడు (అపో. 9:1–9; 22:16). తాను బాప్తిస్మం పొందినది మొదలుకొని (రమారమి 33 ఏండ్ల ప్రాయంలో), పౌలు విశ్వాస మూలంగా జీవించాడు. (రమారమి 68 ఏండ్ల ప్రాయంలో) రోమా చెరసాలయందు మరణం ఆసన్నమైన కాలంలో, "విశ్వాసము కాపాడుకొంటినని" వ్రాశాడు (2 తిమోతి 4:7b).

ఈ "విశ్వాసము" (Gk.: *he pistis*) అనేది "క్రైస్తవ విశ్వాసము యొక్క నిజ స్వరూపము" లేక "క్రైస్తవులచే నమ్మబడేది." అది "అందరి విశ్వాసము" (తీతు 1:4), "సువార్త వలన కలుగు విశ్వాసము" (ఫిలిప్పీ. 1:27). క్రీస్తును గూర్చి వినుటవలన కలిగే విశ్వాసము (రోమా 10:17), మరియు "అపొస్తలులు బోధకు" తమ్మును భక్తితో అప్పగించుకొను విశ్వాసము (అపో. 2:42).

---

సూచనలు

[1]వాస్తవంగా, బైబిల్లో పేర్కొనబడిన సంఘానికి పేరు లేదు. "అది సుబ్బన్న కుక్క" అని నీవు అన్నట్టయితే, నీవు ఆ కుక్క పేరు చెప్పలేదు. "శ్యామ్ యొక్క భార్య" అని నీవన్నట్టయితే, నీవు ఆమె పేరు చెప్పలేదు. నీవు ఆమె భర్త పేరు మాత్రమే ప్రస్తావించావు గాని, నీవు ఆమె పేరు ప్రస్తావించలేదు. "క్రీస్తు సంఘము" అని నీవంటే, సంఘానికి నీవు పేరు పెట్టలేదు – ఆ సంఘం ఎవరికి చెందుతుందో అది మాత్రమే నీవు చెప్పావు. ఆ విధంగా, బైబిలు సంఘం పేరు పెట్టబడనిది.